# నిజామాబాద్-కామారెడ్డి



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com



గురువారం 11 ఏప్రిల్ 2024 02 పేజీలు


## విద్యార్థులు చదువుతోపాటు
# అన్ని రంగాలలో రాణించాలి

**బిక్కనూర్, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని, అలాగే వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రమణ సూచించారు. బుధవారం మండలంలోని సిద్ది రామేశ్వర్ నగర్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, చదువులో ఎక్కువ మార్కులే తెచ్చుకోవడం ముఖ్యం కాదు.



గమ్యానికి చేరుకోవడమే లక్ష్యంగా ఏర్పరచుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక బద్ద చదువు, సాయంత్రం పూట ఆటలు మానసిక ఆరోగ్యానికి సూచికలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 35 మంది విద్యార్థులకు వైద్యులు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాల ఇంఛార్జి వైస్ ప్రిన్సిపాల్ సాయన్న, జిల్లా మానసిక ఆరోగ్య సామాజిక కార్యకర్త డాక్టర్.వంగ రాహుల్ కుమార్, ఉపాధ్యాయులు నరసింహ, రాం శంకర్, విజయ్, సత్యం, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు సహకరించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కామారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అందరూ నోడల్ అధికారులు మరియు ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేయవలసినదిగా జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు చంద్రమోహన్ శ్రీనివాసరెడ్డి, అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి లతో కలిసి నోడల్ అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుమతులు ఫిర్యాదులపై స్పందించుటకు అక్రమ డబ్బు మద్యం కానుకల వంటివి స్వాధీనపరచుకొనుటకు పోస్టల్ బ్యాలెట్ ఈవీఎంల తరలింపు తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అభ్యర్థి చేసే ప్రతి పైసా ఖర్చు లెక్కల్లో చూపవలసిన అవసరం ఉందన్నారు. ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలో ప్రధానంగా ముందస్తుగా అనుమతులు లేని వాహనాలు, సభలు, సమావేశాలు, లౌడ్ స్పీకర్లతో పాటు డబ్బు మద్యం బహుమతులు తరలించుటకు కేసులు నమోదు చేసి, రోజువారి నివేదికలను సమర్పించాలని సూచించారు. సి విజిల్ యాప్ ద్వారా వస్తున్న ఫిర్యాదులపై తక్షణమే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు సమాచారం అందించాలని కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని అన్నారు. ట్విట్టర్, ఫేస్బుక్ వాట్సాప్, యూట్యూబ్ వంటి సామాజిక మధ్యమాలలో వస్తున్న అసత్య వార్తలకు తక్షణమే స్పందించి, అట్టి వార్తల వ్యాప్తి చెందకుండా చూడాలన్నారు. చెల్లింపు వార్తలపై దృష్టి పెట్టాలని, కరపత్రాలు, ఫ్లెక్సీలు వంటివి ముద్రించే విషయంలో ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 127 ఏ సూచనలు పాటించాలన్నారు. ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచార అంశాలు ఎల్ఈడి డిస్ప్లే తదితర వాటికి ఎంసీఎంసి ద్వారా అనుమతులు జారీ చేయాలన్నారు. ఎన్నికల



నోటిఫికేషన్ పడిన వెంటనే డివిజన్ల వారీగా ఈవీఎంలను క్లోజ్డ్ కంటైనర్ లో తరలించే ఏర్పాటు చేయాలన్నారు. బ్యాలెట్ యూనిట్ ద్వారా ఓటు వేసే విధానంపై పట్టణ ప్రధాన కూడలిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, పోలీస్ సిబ్బంది తదితరులకు అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన ప్రక్రియ సోమవారం నాటికి పూర్తి చేయాలన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన వారికి ఎలాంటి మినహాయింపు లేదని, హాజరు కాని వారికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. ఉద్యోగులు ఎవరు రాజకీయ పార్టీల సభలు సమావేశాలు తదితర కార్యక్రమాలలో పాల్గొన్నరాదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వికలాంగులకు వీల్ చైర్ సిద్ధంగా ఉంచాలన్నారు. ఎన్నికల నిర్వహణపై ప్రకటన వెలువడిన నాటి నుండి నేటి వరకు 50 లక్షల నగదు తో పాటు 41 వేల విలువగల మద్యం స్వాధీనం చేసుకున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు వరద రెడ్డి, శ్రీనివాస్, ఎన్నికల పర్యవేక్షకులు ప్రేమ్ కుమార్, ఇందిరా ప్రియదర్శిని, జ్యోతి, స్వప్న, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ తాండలో భారీ అగ్ని ప్రమాదం

**- నివాసపు గుడిసెలు దగ్ధం**

**- 18 లక్షల 40 వేల భారీ ఆస్తి నష్టం**

**లింగంపేట్ 10 సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండలంలోని కొండాపూర్ తండాలో బుధవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం జరిగింది.తండాలోని మంజ ప్రకాష్,మంజ పర్తాల్,మంజ నారాయణ, మంజ బాధల్ సింగ్,మంజ నర్సోడీ,సంబంధించిన నివాసపు గుడిసెలు కాలి భారీ ఆస్తి నష్టం వాటిల్లింది. సంఘటన స్థలానికి నయాబ్ తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్, అదనపు రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్యలు వెళ్లి



ప్రమాదానికి గల కారణాలు తెలుసు కొని ఆస్తి నష్టం విలువ అంచనా వేశారు.ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ తో సంభవించిందని పేర్కొన్నారు.ఈ ప్రమాదంలో మంజ ప్రకాష్ సంబంధించి 4,46,601 రూపాయల నష్టం,మంజా పర్తల్ కు సంబంధించి 4,63,000 రూపాయల నష్టం, మంజు నారాయణకు సంబంధించి 3,41,100 రూపాయల నష్టం,మంజ బాధల్ కు సంబంధించి 2,77,500 రూపాయల నష్టం మంజ నర్సోడికి సంబంధించి 3,05,600 రూపాయల భారీ నష్టం వాటిలిందన్నారు.మజా బాదల్ సింగ్‌కు సంబంధించి డీసీఎం,ట్రాక్టర్,కాలి బూడిదయ్యాయి.మిగతా వారి నగదు వడ్ల బస్తాలు,బంగారం, వెండి పట్టా పాస్ పుస్తకాలు ఆధార్ కార్డులు రిజిస్ట్రేషన్ పత్రాలు,పూర్తిగా కాలిపోయి 18,లక్షల 33 వేల 801రూపాయల నష్టం వాటిల్లిందన్నారు.



# ప్రాణం తీసిన చేపల వేట

**లింగంపేట్ 10 సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండల కేంద్రంలోని కుంటలో చేపల పట్టేందుకు వెళ్లిన అజ్మీర రవి 24 అనే యువకుడు ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందినట్లు లింగంపేట్ ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రామ్ లక్ష్మణ్ పల్లి తండాకు చెందిన అజ్మీర రవి లింగంపేట్ లో ఉంటూ టైల్స్ వర్క్ చేస్తూ జీవించేవాడని సోమవారం స్థానిక కుంటలో చేపలు పట్టేందుకు తల్లి భారతి,అజ్మీర రవి కలిసి వెళ్లారు.రవి చెరువులో చేపలు పడుతుండగా గడ్డపైన తల్లి కూర్చుంది.కొద్ది సేపటికి భారతి పక్కకు వెళ్లి వచ్చేసరికి తన కుమారుడు కనిపించక పోవడంతో నీటిలో వెతికిన ఆచూకీ లభించలేదని. చుట్టుపక్కల వెతికినా కుమారి జాడ దొరకక పోవడంతో ఇంటికి తిరిగి వెళ్లానని మంగళవారం ఉదయం తన కుమారుడు కుంటలో తేలి ఉన్నాడని సమాచారం మేరకు వెళ్లి చూడగా అట్టి శవం తన కుమారునిదే నని తల్లి భారతి ఫిర్యాదులో పేర్కొంది.తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు ఆయన తెలిపారు.

# 5 లక్షల 45 వేల నగదు పట్టివేత

**నిజాంసాగర్, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల నిబంధనలలో భాగంగా వాహనాల తనిఖీలో నిజాంసాగర్ మండలం బ్రాహ్మణపల్లి గేటు వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద బుధవారం 5 లక్షల 45 వేల నగదును పట్టుకున్నట్లు నిజాంసాగర్ ఎస్ఐ కె.సుధాకర్ తెలిపారు. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ఖందార్ పట్వాడా గ్రామానికి చెందిన హుసేన్ కుమారుడు సమీర్ హుసేన్ సాబ్ ఖురేషి అనే వ్యక్తి హైదరాబాద్ నుండి మహారాష్ట్రలోని ముత్కడ్ వైపునకు వెళ్తూ 5 లక్షల 45 వేల రూపాయలను ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకువెళ్తున్నాడు. దాంతో వాటిని పట్టుకొని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమంగా డబ్బులను తరలించినట్లయితే స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అనిల్ కుమార్, సీహెచ్. సాయిలు, ప్రమోద్ రెడ్డి, విజయ్, సాయిలు, మహేందర్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తీరు మార్చుకోకపోతే గుణపాఠం తప్పదు



**బిక్కనూర్ ఏప్రిల్ 10 సూర్య మేజర్ న్యూస్:**
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి అహంకారంతో మాట్లాడుతున్నాడని, ఐదు పర్యాయాలు ఓటమి ఎరుగని నేత గంప గోవర్ధన్ పై తన ఇష్టానుసారం మాట్లాడితే తాట తీస్తామని మండల బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ అందె మహేందర్ రెడ్డి, పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు లు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డికి ఎవరితో ఎలా మాట్లాడడం చేతకాకపోతే తన తోటి పార్టీ నాయకులను అడిగి తెలుసుకోవాలని, షబ్బీర్ అలీ నీకు మాటలు నేర్పించాడా అని ప్రశ్నించారు. మీ నాయకుడే గంప గోవర్ధన్ చేతిలో నాలుగు సార్లు చిత్తుచిత్తుగా ఓడిపోయిన విషయం మరిచి మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. ఎంపీపీ గాల్ రెడ్డిని బర్ల కొట్టం నుండి తీసుకువచ్చిన మాట వాస్తవమేనని, ఆయనకు లేని ఊలుకు నీకెందుకు అని ప్రశ్నించారు. తప్పు తాగి టోల్ ప్లాజా సిబ్బందిని, రోడ్డుపై ఉన్న దాబాపై దాడి చేసిన వ్యక్తి ఆర్మీ నుండి వచ్చిన అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. నీలాంటి వారి వల్ల ఆర్మీ జవాన్లకు చెడ్డ పేరు వస్తుందన్నారు. గంప గోవర్ధన్ భూములకు కబ్జా పప్పు పాల్పడ్డాడని నిరూపిస్తే వాటిని పంచడానికి మేము సిద్ధంగా ఉన్నామని, లేకుంటే బిక్కనూర్ చౌరస్తాలో ముక్కు నేలకు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, మండల ఎంపీటీసీల కోరం అధ్యక్షుడు దాయారి సాయి రెడ్డి, సొసైటీ చైర్మన్ భూమిరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్, ఎంపీటీసీలు కోదూరి సాయ గౌడ్, సరస్వతి ప్రభాకర్, బాలా గౌడ్, నాయకులు అంబల్ల మల్లేశం, రవీందర్ రెడ్డి, ముధం సత్తయ్య, సర్సారెడ్డి, బసవయ్య, దప్పు రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**బిక్కనూర్ ఏప్రిల్ 10 సూర్య మేజర్ న్యూస్:**
గ్రామాలలో సమస్యలను అధికారులు వెనువెంటనే పరిష్కరించాలని, జెడ్పి సీఈవో, డి ఆర్ డి ఓ చందర్ నాయక్ సూచించారు. బుధవారం మండలంలోని లక్ష్మీదేవినిపల్లి గ్రామ శివారులో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచినట్లు వాటిని సరఫరా చేయాలని సూచించారు. అలాగే గ్రామ నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా క్షేత్ర సహాయకులు చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటిని సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏపీవో రాధిక, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నన్ను గెలిపిస్తే పార్లమెంటులో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా : బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్

**కామారెడ్డి, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్ :**
జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలలో నన్ను గెలిపిస్తే నియోజకవర్గంలో నిరుద్యోగులతో పాటు అందరి అభివృద్ధికి కృషి చేస్తానని భారాత రాష్ట్రసమితి అభ్యర్థి గాలి అనిల్ కుమార్ అన్నారు. బుధవారం రోజున కామారెడ్డి జిల్లాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సదాశివనగర్, రామారెడ్డి మండలాలకు సంబంధించిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని



మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడానికి, అంతేకాకుండా నియోజకవర్గానికి భారీగా అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం కల్పించాలని, కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ తో పాటు మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి లను కలుపుకొని అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పడగల రాజేశ్వర్, నగర్ ఎంపీపీ అనసూయ రమేష్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, రామారెడ్డి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగు రవీందర్ రెడ్డి, నరేడి దశరత్ రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మొహీసుద్దీన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దీక్షా స్వాముల మహా మండల పూజా కరపత్రాల ఆవిష్కరణ

**బాన్సువాడ, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్**
శ్రీ ఆంజనేయ స్వామి దీక్ష స్వాముల 15వ సామూహిక మహా మండల పూజ కరపత్రాలను బుధవారం బాన్సువాడ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ విద్య జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డి కరకములచే ఆవిష్కరించడం జరిగింది. బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, బాన్సువాడ సొసైటీ చైర్మన్ ఎర్వాల కృష్ణారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై మార్గదర్శకం చేశారు. హనుమత్ దీక్ష పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ మహారాజ్ వారి ప్రత్యేక పర్యవేక్షణలో సామూహిక మండలం మహా పూజ మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నట్లు వారు పేర్కొన్నారు. మార్చి 13 శనివారం ఉదయం గణపతి హోమం తో ప్రారంభించబడి లక్ష నాగవల్లి దళార్చన, లక్ష హనుమాన్ చాలీసా పారాయణం, మధ్యాహ్నం మహా అన్న ప్రసాద వితరణ తో పాటు సాయంత్రం పంచామృత అభిషేకాలతో ప్రత్యేక పూజలు హారతులు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. భక్తులు అందరూ సకాలంలో అధిక సంఖ్యలో హాజరై శ్రీ ఆంజనేయ స్వామి దీక్ష స్వాముల మహా మండల పూజ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ దీక్ష సేవాసమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శులు అంబిలి పూర్ రాజు స్వామి, పాలకుర్తి దత్తు స్వామి తో పాటు బాన్సువాడ మండల కన్వీనర్ గాండ్ల తేలి ఉమా మహేష్ కుమార్ స్వామి, మండల కో కన్వీనర్లు శంకర్ గౌడ్, పల్లికొండ సాయి కుమార్ మరియు హనుమాన్ మాల ధరించిన స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్య రక్షణకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట



**బిక్కనూర్, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్:**
ప్రజల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. బుధవారం మండలంలోని రామేశ్వర్ పల్లికి చెందిన నాగర్తి నర్సారెడ్డికి ఆపరేషన్ నిమిత్తం ప్రభుత్వం తరఫున మంజూరైన ఒక లక్ష 80 వేల రూపాయల ఎల్ ఓ సి చెక్కును ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ సహకారంతో నియోజకవర్గంలో ఎవరైనా అనారోగ్య సమస్యలతో బాధపడితే వారికి కార్పొరేట్ ఆస్పత్రిలో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రమేష్ రెడ్డి, వినోద్ గౌడ్, పైళ్ల రమేష్ రెడ్డి, నాగర్తి బాల్ రెడ్డి, చిన్న భూమిరెడ్డి, మనోహర్, కొండల్ రెడ్డి, వడ్డే శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 10 సంవత్సరాలు బి బి పాటిల్ చేసింది శూన్యం: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10, సూర్య మేజర్ న్యూస్**
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల పద్మాజివాడి గ్రామంలో బుధవారం రెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో సదాశివనగర్ మండల మరియు గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో సదాశివనగర్ మండల మరియు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ వచ్చేటట్లు కృషి చేయాలని టౌన్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. 10 సంవత్సరాలుగా ఎంపీ బీబీ పాటిల్ సదాశివనగర్ ప్రజలకు చేసింది శూన్యమని, బీబీ పాటిల్ అధ్వర్యంలో సదాశివనగర్ మండల గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. ఈ విషయాన్ని గ్రామ ప్రజలలోకి బలంగా తీసుకుని వెళ్ళాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి గ్రామ కాంగ్రెస్ కమిటి సభ్యులతో వ్యక్తిగతంగా రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ కమిటి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ నాయకులకు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**లింగంపేట్ 10 సూర్య మేజర్ న్యూస్**
లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ బుధవారం అగ్ని ప్రమాద బాధితులకు నిత్యవసరాల సరుకులు పంపిణీ చేశారు. లింగంపేట్ మండలంలోని కొండాపూర్ తాండలు బుధవారం మధ్యాహ్నం విద్యుత్ ఘాతంతో మూడు నివాస గుడిసెలు దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి ఆదేశించడంతో అగ్ని ప్రమాద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు రాజు, జనరల్ సెక్రటరీ గోవింద్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, మాజీ సర్పంచ్ బలరాం నాయక్, కాంగ్రెస్ నాయకులు పూల్ సింగ్, రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.